# ప్రతిభ గ్రూప్స్ ప్రత్యేకం

# 'తేజస్విని' పథకం ఉద్దేశం ఏమిటి..?

## భారత ప్రభుత్వ పథకాలు

**1.** ఉన్నతస్థాయి విద్య అభివృద్ధి కోసం రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్‌ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2013 2) 2014 3) 2015 4) 2016

**2.** డిజిటల్ సాంకేతికత ద్వారా గ్రామీణ ప్రజలకు విద్య, టెలీమెడిసిన్, నైపుణ్య కల్పన కార్యక్రమాలను అందించి, వారిలో డిజిటల్ అక్షరాస్యతను పెంచడానికి 2017-18 బడ్జెట్‌లో ప్రకటించిన పథకం?
1) డిజీగావ్ 2) డిజిటల్ గావ్
3) స్మార్ట్ గావ్ 4) ఎలక్ట్రానిక్ గావ్

**3.** దేశంలోని 2.5 లక్షల గ్రామపంచాయతీలకు హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించడానికి ఇటీవల బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన పథకం?
1) భారత్ నెట్ 2) ఇండియా నెట్
3) డిజీగావ్ 4) ప్రసాద్

**4.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) ప్రసాద్ (2015) | I) దేశంలో ఆధ్యాత్మిక పర్యటనల ప్రోత్సాహానికి ముఖ్య నగరాల అభివృద్ధి |
| B) హృదయ్ (2015) | II) దేశవ్యాప్తంగా వారసత్వ నగరాలను ఎంపిక చేసి, అభివృద్ధి చేయడం |
| C) ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ (2016) | III) వివిధ రాష్ట్రాల్లో ఉన్న కళలు, సంస్కృతులను ఏకతాటిపై తెచ్చి పర్యటక రంగాన్ని అభివృద్ధి చేయడం |
| D) స్వదేశీ దర్శన్ (2015) | IV) పర్యటక స్థలాల అభివృద్ధి, విదేశీ పర్యటకుల ఆకర్షణ |
| E) పాఠశాల నర్సరీ యోజన (2015) | V) పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు ప్రకృతి, పర్యావరణంపై అవగాహన కల్పించడం |

1) A-I, B-II, C-III, D-IV, E-V
2) A-II, B-I, C-III, D-IV, E-V
3) A-I, B-II, C-IV, D-III, E-V
4) A-I, B-V, C-II, D-IV, E-III

**5.** ప్రగతి (PRAGATI) అంటే...?
1) Pro Active Governance And Timely Implementation
2) Pro Active Government And Timely Implementation
3) Pro Active Guidance And Timely Implementation
4) Pro Active Governor And Timely Implementation

**6.** ప్రసాద్ (PRASAD) అంటే...?
1) పిలిగ్రమేజ్ రిజువనేషన్ అండ్ స్పిరిట్యువల్ ఆగ్‌మెంటేషన్ డ్రైవ్
2) పీపుల్ రిజువనేషన్ అండ్ స్పిరిట్యువల్ ఆగ్‌మెంటేషన్ డ్రైవ్
3) పిలిగ్రమేజ్ రికగ్నేషన్ అండ్ స్పిరిట్యువల్ ఆగ్‌మెంటేషన్ డ్రైవ్
4) ఏదీకాదు

**7.** హృదయ్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో ఎంపికైన వారసత్వ నగరం?
1) అమరావతి 2) విశాఖపట్నం
3) కాకినాడ 4) నెల్లూరు

**8.** హృదయ్ పథకం కింద తెలంగాణలో ఎంపికైన వారసత్వ నగరం?
1) సిద్దిపేట 2) నిజామాబాద్
3) వరంగల్ 4) ఖమ్మం

**9.** స్వచ్ఛ భారత్ మిషన్‌ను ఏ మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది?
1) పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
2) పర్యావరణ మంత్రిత్వ శాఖ
3) గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
4) ఆర్థిక మంత్రిత్వశాఖ

**10.** 2017 మే 1 న కేంద్రం ప్రారంభించిన 'ఒక ఐపి - రెండు ఆస్పత్రులు' పథకం ఎవరికి ఉద్దేశించింది?
1) మహిళలు 2) వికలాంగులు
3) వలస కార్మికులు 4) వృద్ధులు

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

★ వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లోని పథకాలన్నింటినీ ఒకే గొడుగు కిందికి తెచ్చేందుకు రూపొందించిన పథకం - కృషోన్నతి యోజన
★ 2022 నాటికి పట్టణాల్లోని 30 మిలియన్ల కుటుంబాలకు ఇళ్లు నిర్మించడానికి ఉద్దేశించిన పథకం - సర్దార్ పటేల్ గృహనిర్మాణ పథకం
★ భారతదేశంలో విదేశీ సహకారంతో ఉన్నత విద్యలో నాణ్యతను పెంచడానికి 2015 నవంబరు 30 న ప్రారంభించిన పథకం - జియాన్
★ ఈశాన్య రాష్ట్రాల్లో ఎయిడ్స్‌ను అరికట్టడానికి 2016 ఫిబ్రవరి 6 న ప్రారంభించిన పథకం - ప్రాజెక్ట్ సన్‌రైజ్
★ ఆర్థిక సమస్యల కారణంగా ఉన్నత విద్యకు ఆటంకం కలగకూడదనే లక్ష్యంతో విద్యార్థులకు ఉపకారవేతనాలు, విద్యారుణాలను అత్యంత తేలికైన దరఖాస్తు విధానంతో అందించేందుకు 2015 ఆగస్టు 15 న ప్రారంభించిన పథకం - విద్యాలక్ష్మి

**11.** స్వచ్ఛ భారత్‌కి సంబంధించి సరైన వ్యాఖ్యలేవి?
ఎ) ఈ కార్యక్రమం అయిదేళ్లపాటు అమల్లో ఉంటుంది.
బి) స్వచ్ఛ భారత్ లోగో (గాంధీ అద్దాలు) రూపొందించింది మహారాష్ట్రకు చెందిన అనంత్ ఖస్బర్దార్.
సి) స్వచ్ఛ భారత్ నినాదమైన 'స్వచ్ఛతకు ఒక ముందడుగు' (ఏక్ కదమ్ స్వచ్ఛతాకీ ఓర్) కి రూపకల్పన చేసింది గుజరాత్‌కు చెందిన భాగ్యశ్రీ.
1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
3) ఎ, సి మాత్రమే 4) ఎ, బి, సి

**12.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) మేక్ ఇన్ ఇండియా (2014) | I) తమ ఉత్పత్తులను భారత్‌లో తయారు చేసేలా భారతీయ, బహుళజాతి కంపెనీలను ప్రోత్సహించడం |
| B) ఫేమ్ ఇండియా (2015) | II) పర్యావరణ అనుకూల వాహనాల తయారీ, కొనుగోలును ప్రోత్సహించడం |
| C) డిజిటల్ ఇండియా (2015) | III) ఎలక్ట్రానిక్ రూపంలో పౌరులకు ప్రభుత్వ సేవలు |

1) A-I, B-II, C-III 2) A-II, B-I, C-III
3) A-III, B-I, C-II 4) A-I, B-III, C-II

**13.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) ఇంప్రింట్ ఇండియా (2015) | I) దేశంలో ప్రముఖ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సాంకేతిక, యాంత్రిక సవాళ్లను అధిగమించడం |
| B) స్టార్టప్ ఇండియా (2016) | II) కొత్త కంపెనీలు, వెంచర్లను ఉద్యోగాల కల్పన దిశగా ప్రోత్సహించడం |
| C) స్టాండప్ ఇండియా (2016) | III) ఎస్సీ, ఎస్టీ మహిళా వ్యాపారవేత్తలకు ఆర్థిక సాధికారత |

1) A-II, B-I, C-III 2) A-I, B-III, C-II
3) A-I, B-II, C-III 4) A-III, B-I, C-II

**14.** వ్యవసాయ భూముల నాణ్యత, పరిరక్షణ, ఎరువుల సమతౌల్య ఉపయోగం తదితర అంశాలకు సంబంధించిన 'భూసార కార్డులను' ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 2014 2) 2015 3) 2016 4) 2017

**15.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) ఉస్తాద్ (2015) | I) మైనారిటీల్లో హస్తకళా నైపుణ్యాన్ని గుర్తించి, ప్రోత్సహించడం |
| B) నయా మంజిల్ (2015) | II) ముస్లిం విద్యార్థుల్లో పాఠశాల డ్రాపవుట్లను తగ్గించడం |
| C) నయీ రోషిణి (2012-13) | III) ముస్లిం మైనారిటీ మహిళలకు సాధికారత |
| D) మిషన్ ఎంపవర్‌మెంట్ (2014) | IV) మైనారిటీ సాధికారతకు ఉద్దేశించిన పథకాల క్షేత్రస్థాయి అమలు పరిశీలన |

1) A-I, B-II, C-III, D-IV
2) A-II, B-I, C-III, D-IV
3) A-I, B-II, C-IV, D-III
4) A-I, B-III, C-II, D-IV

**16.** దేశవ్యాప్తంగా రైతులు తమ ఉత్పత్తులను గరిష్ఠ ధరలకు విక్రయించేందుకు 2016 ఏప్రిల్ 14 న ప్రారంభించిన పథకం?
1) పెహల్ 2) ప్రసాద్ 3) ఈ-నామ్ 4) అమృత్



రచయిత
- షేక్ పీర్ సాహెబ్
విషయ నిపుణులు

**17.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ (2015) | I) యువతకు నైపుణ్య శిక్షణ |
| B) నైపుణ్య భారత మిషన్ (2015) | II) ఒకటి నుంచి పన్నెండో తరగతి వరకు విద్యార్థుల్లో సైన్స్, గణితంపై ఆసక్తి పెంచడం |
| C) ప్రవాసీ కౌశల్ వికాస్ యోజన (2017) | III) భారతీయ యువతకు విదేశాల్లో ఉద్యోగ సాధనకు అవసరమైన శిక్షణ |

1) A-I, B-II, C-III 2) A-II, B-I, C-III
3) A-II, C-I, B-III 4) A-III, B-I, C-II

**18.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) సురక్ష బీమా యోజన (2015) | I) ప్రమాద బీమా కల్పించడం |
| B) జీవనజ్యోతి బీమా యోజన (2015) | II) జీవిత బీమా కల్పించడం |
| C) ఫసల్ బీమా యోజన (2016) | III) రైతులకు తక్కువ ప్రీమియంతో పంట బీమా సౌకర్యం |
| D) వరిష్ఠ పింఛన్ (2017) | IV) వృద్ధుల సామాజిక భద్రత కోసం ఎల్ఐసీ భాగస్వామ్యంతో బీమా సౌకర్యం |

1) A-II, B-I, C-III, D-IV 2) A-I, B-II, C-IV, D-III
3) A-III, B-I, C-II, D-IV 4) A-I, B-II, C-III, D-IV

**19.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) స్మార్ట్ సిటీ మిషన్ (2015) | I) లక్ష జనాభా దాటిన 500 పట్టణాలు, నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పన. |
| B) అమృత్ (2015) | II) గ్రామాలను స్మార్ట్ విలేజ్‌లుగా అభివృద్ధి చేయడం |
| C) శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ (2016) | III) దేశవ్యాప్తంగా 100 నగరాల ఎంపిక, అభివృద్ధి |

1) A-I, B-II, C-III 2) A-III, B-I, C-II
3) A-I, B-III, C-I 4) A-II, B-I, C-II

**20.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (2015) | I) యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ |
| B) ప్రధానమంత్రి ముద్రా యోజన (2015) | II) చిన్నతరహా వాణిజ్యాలకు, సంస్థలకు రుణ మంజూరు |
| C) ప్రధానమంత్రి ఆవాస్ యోజన (2015) | III) దేశంలోని గనుల తవ్వకాలకు సంబంధించిన ప్రాంత ప్రజల సంక్షేమం |
| D) ప్రధానమంత్రి ఖనిజక్షేత్ర కళ్యాణ్ యోజన (2015) | IV) దేశంలోని పట్టణ పేదలందరికీ 2022 నాటికి గృహవసతి |

1) A-I, B-II, C-III, D-IV
2) A-I, B-II, C-IV, D-III
3) A-II, B-I, C-III, D-IV
4) A-I, B-IV, C-III, D-II

**21.** 2020 నాటికి వ్యాక్సిన్‌తో నివారించదగిన ఏడు వ్యాధులకు సంబంధించిన టీకాలను పిల్లలందరికీ వేయాలనే లక్ష్యంతో 2014 డిసెంబరు 25 న ప్రారంభించిన పథకం?
1) అమృత 2) జీవన జ్యోతి
3) మిషన్ ఇంద్రధనుష్ 4) హృదయ్

**22.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (2015) | I) దేశంలో వ్యవసాయ భూములకు సమర్థవంతమైన జలవనరుల నిర్వహణ |
| B) ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన (2014) | II) ప్రజలందరికీ బ్యాంకింగ్ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం |
| C) ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన (2016) | III) కరెన్సీ నోట్ల రద్దు తర్వాత ఖాతాల్లో జమచేసిన నల్లధనంపై 50% పన్ను విధించడం |
| D) ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరతా మిషన్ (2017) | IV) గ్రామాల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంచడం |

1) A-I, B-II, C-III, D-IV
2) A-I, B-II, C-IV, D-III
3) A-II, B-I, C-III, D-IV
4) A-IV, B-III, C-II, D-I

**23.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) సుకన్య సమృద్ధి యోజన (2015) | I) ఆడపిల్లలకు ఉన్నత విద్య, వివాహ ఖర్చు |
| B) బేటీ బచావో, బేటీ పడావో (2015) | II) తగ్గిపోతున్న బాలల లింగ నిష్పత్తి నివారణ |
| C) ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (2016) | III) మాతాశిశు మరణాల తగ్గింపే లక్ష్యంగా గర్భిణులకు సంపూర్ణ వైద్య పరీక్షలు |
| D) మాతృత్వ ప్రయోజన (2017) | IV) గర్భిణులు, బాలింతలకు సరైన పోషకాహారం |
| E) తేజస్విని (2017) | V) కౌమార బాలికల సంక్షేమం - వారికి విద్య, ఉద్యోగ నైపుణ్యాల కల్పన |

1) A-II, B-I, C-III, D-IV, E-V
2) A-I, B-II, C-III, D-IV, E-V
3) A-I, B-II, C-III, D-V, E-IV
4) A-I, B-II, C-IV, D-III, E-V

**24.** వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఆహారశుద్ధిని ఆధునికీకరించడం, వ్యవసాయ వ్యర్థాలను తగ్గించే లక్ష్యంతో 2017 మే 3 న కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన పథకం ఏమిటి?
1) సంపద 2) కృషోన్నతి యోజన
3) ఈ-నామ్ 4) హృదయ్

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-1 | 6-1 | 11-4 | 16-3 | 21-3 |
| 2-1 | 7-1 | 12-1 | 17-2 | 22-1 |
| 3-1 | 8-3 | 13-3 | 18-4 | 23-2 |
| 4-1 | 9-1 | 14-2 | 19-2 | 24-1 |
| 5-1 | 10-3 | 15-1 | 20-2 | |